

# రెడ్డి కార్పొరేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయాలి
- రెడ్డి సంఘం రాష్ట్ర నాయకుల వినతిపత్రం

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 19:** రెడ్డి కార్పొరేషన్ కు చట్టబద్ధత కల్పించి, విధి విధానాలు రూపొందించి పాలకవర్గాన్ని నియమించాలని రెడ్డి సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డిలను రెడ్డి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు గురువారం కలిసి సమస్యలను వివరించారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి "రెడ్డి సంఘం తెలంగాణ" రాష్ట్ర నాయకులు వినతిపత్రం అందజేశారు. అనేక సంవత్సరాల నిరుపేద రెడ్ల పోరాటాలను పరిగణలోకి తీసుకుని సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. నిరుపేద రెడ్డి విద్యార్థులకు అగ్రకులం పేరుతో ఉపాధి అవకాశాలలో ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకపోవడం వలన వాటి ఫలాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో నిరుపేద రెడ్ల కోసం జరిపిన సభలు, సమావేశాలు, ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తులు, ధర్నాలు, రాస్తారోకోలు, అసెంబ్లీ ముట్టడి లాంటి నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం వంద రోజులలో "రెడ్డి కార్పొరేషన్" ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించినప్పటికీ నేటి వరకు విధి, విధానాలు వెల్లడించలేదని, పాలకవర్గాన్ని నియమించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

నిరుపేద రెడ్డి విద్యార్థులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ప్రక్రియను విద్య, ఉద్యోగ అవకాశాలలో పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ కమీషన్"ను జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం తెలంగాణ గౌరవ అధ్యక్షుడు నవల్గ సత్యనారాయణ రెడ్డి, సలహాదారులు నూకల నరేష్ రెడ్డి, బొక్క భూపాల్ రెడ్డి, పెండ్యాల కేశవ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, కన్వీనర్ బద్దూర్ వెంకటేశ్వర రెడ్డి, జనరల్ సెక్రెటరీ నల్ల సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షులు చందుపట్ల నరసింహా రెడ్డి, ఎదునూరి శ్రీపతి రెడ్డి, శేరి అంతిరెడ్డి, కోశాధికారి వంటేరు గోపాల్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్నెపల్లి లింగారెడ్డి, కార్యదర్శులు కైలా దేవేందర్ రెడ్డి, పసుల శేఖర్ రెడ్డి, సంగారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మడప కిరణ్ కుమార్ రెడ్డి, పొన్నతోట అజయ్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 19:** కొత్త రేషన్ కార్డుల జారీపై తెలంగాణ ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డు జారీకి పటిష్టమైన కార్యచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొత్త రేషన్ కార్డుల కోసం అక్టోబర్ 2నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధా నాలపై గురువారం ( సెప్టెంబర్ 19న ) సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహా..రేషన్ కార్డుల జారీపై అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికి డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చే దానిపై కసరత్తు చేశారు. ఈ అంశంపై త్వరలో మరోసారి సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సీఎస్ శాంతికుమారి, సీఎం ప్రిన్సిపాల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, సంగీత సత్యనారాయణ, మాణిక్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం రఘునందన్ రావు, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చౌహాన్ పాల్గొన్నారు.






# నవభూమి

తెలంగాణ

అనుబంధం

20 సెప్టెంబర్,2024 శుక్రవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


## కాళేశ్వరం కమిషన్ విచారణ

# రేపటి నుంచి ప్రారంభం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 19:** కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ రేపటి(శుక్రవారం) నుంచి మళ్లీ ప్రారంభం కానుంది. రేపు కమిషన్ ముందుకు ఎడుగురు సీఈ స్థాయి ఇంజనీర్లు రానున్నారు. కమిషన్ బహిరంగ విచారణకు రీసెర్చ్ ఇంజనీర్లు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు రానున్నారు. గత నెలలో కమిషన్.. 15 మందికిపైగా విచారణ చేసింది. రేపటి నుంచి 25 మందికి పైగా కమిషనర్ జస్టిస్ పీనాకి చంద్ర ఘోష్ విచారణ చేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్‌డీఎస్ఏ, పూణే రిపోర్ట్ కోసం లేఖలు రాసిన కమిషన్, కమిషన్‌కు కావాల్సిన సమాచారం ఇస్తానని ఆయా టీమ్స్ చెప్పాయి. కమిషన్ అడిగిన లాయర్‌ను ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతీ ఒక్కరినీ కమిషన్ బహిరంగ విచారణ చేయనుంది. ఇక.. ఇప్పటికే కమిషన్ విచారణ కార్యాలయానికి కమిషనర్ జస్టిస్



పీనాకి చంద్ర ఘోష్ చేరుకున్నారు. ఘోష్‌తో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ భేటీ అయ్యారు.రేపటి నుంచి ఎవరిని విచారణ చేయాలి అనే అంశం, విజిలెన్స్, ఎన్‌డీఎస్ఏ రిపోర్టులపై చర్చించారు. ఇప్పటికే మొదలైన ఓపెన్ కోర్టు విచారణ. గత 20 నుంచి ఐదు రోజుల పాటు ఇరిగేషన్ అండ్ సీఈఓ అధికారులను జస్టిస్ గోష్ విచారించారు.

## దానం నాగేందర్‌పై మహిళా

# కమిషన్‌కు ఫిర్యాదు

- నీచ భాష అంటూ కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 19:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీజేపీ మహిళా మోర్చా నేతలు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌కు ఫిర్యాదు చేశారు. బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌పై దానం నాగేందర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ శారదను కలిసి తెలిపారు. దానంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

మరోవైపు, దానం వ్యాఖ్యలపై బీజేపీ నేతలతోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా మండిపడ్డారు. మహిళలను కించపరిచే విధంగా రాజకీయాలు ఉండకూడదు. బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ పట్ల దానం నాగేందర్ ఉపయోగించిన నీచమైన భాష ఆమోదయోగ్యం కాదన్నారు కేటీఆర్. కంగనా రనౌత్ అభిప్రాయాలను, ఆమె పార్టీ ఐడియాలజీని తాను ఏకీభవించను.. కానీ ఇలా ఆమెపై దిగజారుడు మాటలు మాట్లాడటం సరికాదన్నారు.

ఢిల్లీలో, తెలంగాణలోని కాంగ్రెస్ నేతలు కూడా దానం నాగేందర్ వ్యాఖ్యల పట్ల మౌనం వహించడం ఆశ్చర్యంగా ఉంది. దానం వ్యాఖ్యలను వారు ఆమోదిస్తున్నారా..? అని



కేటీఆర్ ప్రశ్నించారు. కాగా, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ.. సోనియా గాంధీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు.. తెలంగాణలోని మీ సొంత పార్టీ సభ్యులు, రేవంత్ రెడ్డి స్పందించకముందే.. కేసీఆర్ స్పందించారు. సోనియా గాంధీని అవమానించేలా హిమంత బిస్వా శర్మ చేసిన వ్యాఖ్యలను రేవంత్ రెడ్డి కంటే ముందే కేసీఆర్ ఖండించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రాజకీయాలను పక్కనపెడితే నీతి, మర్యాదకు కట్టుబడి ఉంటామన్నారు కేటీఆర్. క్రూరమైన నేరం.. క్రూరమైన నేరమే. అది రేప్ కావొచ్చు. మర్డర్ కావొచ్చు.. మహిళలను కించపరిచేలా మాట్లాడటం కూడా నేరమే. మీ పార్టీలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పాలని, పార్టీ కేడర్‌కు విలువలు నేర్పాలని సూచిస్తున్నాను. స్త్రీలను గౌరవించడం అనేది మర్యాదకు సంబంధించిన అంశం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత

2



# అక్రమ నిర్మాణాలు కూల్చివేత





**మంచిర్యాల 19 సెప్టెంబర్ నవభూమి:** నస్పూర్ కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాన్ని గురువారం డిటిఎఫ్ టీం అధికారులు కూల్చివేశారు. టీబీజీకెఎస్ నాయకుడైన డీకొండ అన్నయ్య సర్వే నంబర్ 40 లో ఇంటి నిర్మాణానికి అనుమతులు తీసుకొని,అక్రమంగా ప్రభుత్వ భూమైనా సర్వే నెంబర్ 42 లో నిర్మాణాలు చేపట్టారని,మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో పలుమార్లు నోటీసులు ఇచ్చిన పట్టించుకోలేదని, అనుమతులు లేని కారణంగానే కూల్చేయడం జరిగిందని డీటీఎఫ్ టీం అధికారులు తెలిపారు. ఐదంతస్తుల మేడాను కూల్చేస్తుంటే మందలాదిమంది ప్రజలు అధికారులపై ప్రశంసల జల్లు కురిపించారు. హైదరాబాద్ హైడ్రా మంచిర్యాలకు తాకిందని పలువురు చర్చించుకుంటున్నారు.అలాగే నస్పూర్ మున్సిపాలిటీ 21 వార్డు కౌన్సిలర్ బేర సత్యనారాయణ అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన ప్రహారి గోడ కట్టడాన్ని సైతం డిటిఎఫ్ అధికారులు కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారికైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

# కేటీపీపీ పైప్ లైన్ లీకేజీ పనుల పునరుద్ధరణ

**నవభూమి కథనానికి స్పందన**





**కాటారం,సెప్టెంబర్ 19 నవభూమి ప్రతినిధి:** నెల రోజుల గా పైప్ లైన్ లీకేజీ – పట్టించుకోని అధికారులులి సోమవారం ప్రచురించబడిన నవభూమి కథనానికి స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి నీటిని రహదారి పై రాకుండా డ్రైనేజీ లకు వరద మళ్లింపు చేశాడు. లికేటిపీపి పైప్ లైన్ లీకేజీ వరద మళ్లింపులి మంగళవారం ప్రచురించబడిన నవ భూమి కథనానికి స్పందించిన కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు గురువారం పూర్తి స్థాయిలో పైప్ లైన్ మరమ్మతులు చేసి వాటర్ లీకేజీ కాకుండా శాశ్వత పరిష్కారం చేసారు.యంత్రాల సహాయంతో భారీ గుంత తీయించి ఏఈ అనిల్ బాబు, ఏఈఈ రమేష్ లు దగ్గరుండి పైప్ లైన్ మరమ్మతులు చేపట్టారు.పలువురు నవభూమి లో వచ్చిన కథనాలకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# మాజీ ఎమ్మెల్యే బీరం సతీమణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ముంత మల్లయ్య



**వీపనగండ్ల సెప్టెంబర్ 20 నవభూమి–** కొల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సతీమణి బీరం విజయమ్మ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ వీపనగండ్ల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గుంత మల్లయ్య యాదవ్, తన కుమారుడు ముంత శివ యాదవ్, హైదరాబాదులో తన నివాసంలో జన్మదిన సందర్భంగా బొక్కెనే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు ముంత మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ,, కొల్లాపూర్ నియోజక వర్గా ప్రజలకు మీ సేవలు ఎంతో అవసరమని అన్నారు.

# అర్హులైన వికలాంగుల నుంచి టీజీ ఆర్‌టిసి బస్సుపాసుల దరఖాస్తుల స్వీకరణ

**రుద్రంపూర్ సెప్టెంబర్ 19 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఆర్టీసీ అర్హులైన వికలాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్స్ప్రెస్ బస్సులు ఆడవారికి మాత్రమే ఉచితమని అందరికీ తెలిసిన విషయమే. కానీ వినూత్నంగా ప్రభుత్వం డీలక్స్ బస్సులకు పాసులను జారీ చేసింది. ఇది కేవలం వికలాంగులకు మాత్రమే అది కూడా 50 శాతం రాయితీతో బస్సు పాసులను ఇస్తున్నారు. దీనికి సంబంధించి చుట్టుపక్కల గ్రామాల నుంచి అర్హులైన వికలాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో రుద్రంపూర్ సెక్రటరీ నరేందర్, భూక్య శ్రీదేవి నాయక్, సలీం, కేస్ లీ, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలనలో శరవేగంగా పారిశుధ్య పనులు

- కాటారం మండల కేంద్రంలో స్వచ్ఛత హి సేవ





**కాటారం,సెప్టెంబర్ 19 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన లో బాగంగా గురువారం కాటారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్ ఆద్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో బాగంగా పంచాయతీ సిబ్బందితో ప్రధాన రహదారులు శుభ్ర పరిచారు.అలాగే చెత్త చెదారం రహదారి వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ట్రాక్టర్ సహాయంతో గ్రామ పొలిమేర లకు తరలించారు. చికెన్,మటన్ షాప్ ల యజమాను లకు రహదారి పై కుళ్లిన మాంసం పడేయద్దని హెచ్చరించారు. పండ్లు, కూరగాయల షాపులు రహదారి పై పెట్టద్దని సూచించారు.మండల కేంద్రం లోని పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి,ప్లాస్టిక్ వినియోగించవద్దని తెలిపారు.డ్రైనేజీలు,మురికి గుంటలు సిబ్బందితో శుభ్రం చేయించారు.పలు దుకాణాల ముందు ఇచ్చట ప్లాస్టిక్ నిషేధం అని సూచిక బోర్డు లు గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వీరస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్,కారోబర్ దోమల శ్రీనివాస్ ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ శాంతి కోసం తోడ్పాటు అందించాలి

- షాద్ నగర్ సదర్ ఖాజీ సయ్యద్ ముఖ్తదీర్ అలీ
- షాద్‌నగర్‌లో మిలాద్ ఉన్ నబీ భారీ ర్యాలీ



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** ప్రతీ పౌరుడు సమాజ శాంతి కోసం తోడ్పాటును అందించాలని మహ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో పయణించాలని షాద్ నగర్ సదర్ ఖాజీ సయ్యద్ ముఖ్తదీర్ అలీ పిలుపునిచ్చారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని పటేల్ రోడ్డు మజీద్ నుంచి ఫరూఖ్ నగర్ కౌసర్ మజీద్ వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. దాదాపు 2000 మందికి పైగా ముస్లిం యువత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాజ శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. దివ్యగ్రంథం ఖురాన్ సూచించిన బోధనలు అందరికీ శిరోధార్యం కావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్దఎత్తున ముస్లిం యువకులు, ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మహ్మద్ అలీఖాన్ బాబర్, మహ్మద్ ఇబ్రహీం, ఎంఐఎం అధ్యక్షులు ఎం.డి. గౌస్, యువ నాయకులు బిఆర్ఎస్ యువనాయకులు మహ్మద్ ఎజాస్ అడ్డు, బాబాగోరీ, ముబీన్గారి, ముంతాజ్ అలీఖాన్, కౌన్సిలర్ సర్వర్ పాష, సీనియర్ జర్నలిస్టు మన్సూర్ అలీ ఖాన్, మసూద్ ఖాన్, ఎండి ఖాదర్ గోరి, హఫీజ్ షోయబ్ అత్తారి, అజహర్, సయ్యద్ అష్రఫ్ అలీ, జమీలొద్దీన్, అమిద్ అలీ ఖాన్ ఖాలెడ్ ఖాన్, ఇస్మాయిల్ ఖాన్ తదితరులతో పాటు గ్రామ ముస్లిం పెద్దలు తదితరుల ఆధ్వర్యంలో స్థానిక సీఐ విజయ్ కుమార్, తదితరులను ఘనంగా సన్మానించారు. ర్యాలీగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలల జరగకుండా గట్టి బంకోబస్తు ఏర్పాటు చేశారు.

## గ్యాస్ సబ్సిడీ బాండ్‌లు పంపిణి



**నర్సాపూర్ నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఏల్ పీజీ గ్యాస్ సిలెండర్ యొక్క రూ 500/- సబ్సిడీ బాండ్ పేపర్లను గురువారం నాడు కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఉదయం నుండి ఎంపిక చేయబడి వచ్చిన లబ్ధి దారులకు పంపిణి చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి పణింద్ర కృష్ణ తెలియ జేశారు.కావున కార్యాలయం లో చూపబడిన లిస్ట్ నందు ఎంపిక అయిన లబ్ధి దారులు మాత్రమే వారి యొక్క ఎల్ పి జి గ్యాస్ బుక్ మరియు రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు జీరాక్సు తీసుకొని రాగలరని కోరారు .ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ ), లింగం. లబ్ధిదారులు మహిళలు తదితరులు ఉన్నారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, సర్పంచుల సంఘం భూమన్న యాదవ్‌లు



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 19 ( నవభూమి):** భీమారం మండలం కాజిపల్లి వాసి తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఈరోజు హైదరాబాదు లో పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, మరియు సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్ లు పాల్గొన్నారు.

## ఎంపీపీ కార్యాలయంలో పార్టీలతో సమావేశం

**చొప్పదండి, సెప్టెంబర్19 (నవభూమి):** చొప్పదండి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాలరావు రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ వార్డుల ఫోటో ఎలక్టోరల్ రోల్స్ తయారీ, ప్రదర్శన, ఓటరు జాబితాలో మార్పులు చేర్పుల నిమిత్తం ఈ సమావేశం నిర్వహించారు. తహసిల్దార్ నవీన్ కుమార్, నాయబ్ తహసీల్దార్లు శ్రీనివాస్, మనోజ్ కుమార్, సూపరింటెండెంట్ శ్రావణ్ కుమార్,మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ (కాంగ్రెస్) ,వైస్ చైర్మన్ మునగాల రాజేందర్(కాంగ్రెస్), తిరుపతి (టి డి పి),బండారి శేఖర్(ఏ ఐ ఎఫ్ బి), అంజయ్య(బి జె పి), బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు కాటారం పోలీస్‌ల హెచ్చరికలు

- సెల్ నెంబర్లతో కూడిన పోలీస్ శాఖ స్టిక్కర్,రిజిస్ట్రేషన్ నంబరు ప్లేట్ తప్పకుండా ప్రతి ఆటోపై ఉండాలి
- కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి





**కాటారం,సెప్టెంబర్ 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ లోని అన్ని ఆటో యూనియన్ల డ్రైవర్లను కాటారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి,సీఐ నాగార్జున రావు లు పలు సూచనలు,హెచ్చరికలు చేశారు.ఆటో టాప్ ల పైన తప్పకుండా సీరియల్ నెంబర్ తో కూడిన పోలీస్ శాఖ వారి సెల్ ఫోన్ నెంబర్లు ఉండవలెనని,ప్రతి అటో కు రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ ఉండాలని, నెంబర్ ప్లేట్ లేని ఆటో లను సీజ్ చేయడం జరుగు తుందని తెలిపారు.ఆక్సిడెంట్ జరిగినప్పుడు తొందరగా గుర్తు పట్టడానికి ప్రతి ఒక్కరూ ఆటో టాప్ పై నెంబర్ ఉండేలా చూసుకోవాలి అని సూచించారు.ఓవర్ లోడ్ ప్యాసింజర్లు గురించి హెచ్చరించడమైనది, అదేవిధంగా ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్, ఆటో ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యముగా ఆటో డ్రైవర్లు అమ్మాయి ల పట్ల లేదా వారి ఆటోలో ఎవరైనా అమ్మాయి లను తీసుకుని పోవడం లాంటివి చేసినచో వారి పైన కఠినమైన చర్యలు తీసుకోబడునని తెలియ జేశారు.అమ్మాయిలు ఆటోలో ఎక్కితే జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఏదైనా సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని తెలియ జేశారు.ఆటో ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా ట్రాఫిక్ రూల్స్ కఠినతరం చేస్తూన్నామని,అందుకే అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.ముఖ్యంగా కాటారం పరిసర ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లు, ఇతర ట్రావెల్ వాహన దారులకు హెచ్చరికతో కూడిన సూచనలు చేశారు.గ్రామాల నుండి మండల కేంద్రం కు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆటో డ్రైవర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని,అదే విధంగా ఆటోలను ప్యాసింజర్ ఫ్రెండ్లీగా ఉంచుకోవాలని సిఐ నాగార్జున రావు పేర్కొన్నారు. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని అన్ని ఆటో యూనియన్ల డ్రైవర్లు, కార్మికులకు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,మండల కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల ఆటో కార్మికులు, డ్రైవర్లు మర్యాదతో మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు,ఎస్ఐ మ్యాక అభినవ్,ఆటో ఓనర్లు,డ్రైవర్లు పాల్గొన్నారు

## ఛలో ప్రజాభవన్‌కు పిలుపునిచ్చిన పాపానికి రాష్ట్రవ్యాప్తంగా వారిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- రుణమాఫీ మాట నిలబెట్టుకోవాలని రైతులు ఛలో ప్రజాభవన్‌కు పిలుపు ఇవ్వడం తప్పా.. రైతులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్



**జన్నారం, నవభూమి :-** నిన్న రాత్రి నుంచి రైతులను, రైతు సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టుచేసి పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం దారుణమైన చర్య వారేమైనా దొంగలా, ఉగ్రవాదులా ఇవ్వాళ ఉదయం నుంచి కూడా అనేక చోట్ల అన్నదాతల ఇళ్లకు వెళ్లి వారిని అదుపులోకి తీసుకుంటున్నట్టు సమాచారం అందుతోంది. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ప్రభుత్వం ఇకనైనా ఆపాలని జన్నారం మండల బి ఆర్ ఎస్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల నిర్బంధకాండతో రైతుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అక్రమంగా నిర్బంధించిన రైతులందరినీ వెంటనే పోలీసులు బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ ముఖ్యమంత్రికి రైతులంటే ఇంత భయమెందుకు అన్నదాతలపై ఇంతటి నిర్బంధమెందుకు అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసినందుకే రైతులు ఆందోళన పథం పట్టాడు

ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా తమకు తామే సంఘటితమై మొదలుపెట్టిన ఈ రైతు ఉద్యమం ఇంతటితో ఆగదు. రైతుల సంఘటిత శక్తి ముందు దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచక తప్పదు.

## ఆటో డ్రైవర్‌ల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**జూలురుపాడు, సెప్టెంబర్ 19 (నవభూమి )**-ఈనెల 22,23 వ తేదీల లో భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగే ఆటో,క్యాబ్ మోటార్ డ్రైవర్ ల మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య పిలుపు ఇచ్చారు.ప్రచార కార్య క్రమంలో బాగంగా మండల కేంద్రానికి విచ్చేసిన ఏఐటియుసి జిల్లా సమితికి పాపకొల్లు,చంద్రుగొండ అడ్డాల ఆటో డ్రైవర్లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో మోటార్ రంగ సమస్యల పరిష్కారం కోసం 1969వ సంవత్సరంలో మొట్టమొదటిసారి ఆటో రిక్షా డ్రైవర్ యూనియన్ స్థాపించబడిందని ఆనాటి నుంచి నేటి వరకు ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల పక్షాన నిలబదిందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వలన ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని వారి సంక్షేమం కోసం ఆర్థిక సహాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,ఏఐటీయూసీ, జిల్లా నాయకులు,



జక్కుల రాములు,హనుమంతరావు,బత్తుల సత్యనారాయణ, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా,ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు చాంద్ పాషా,గార్లపాటి శివకృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నిమ్మటూరి లక్ష్మయ్య,కామేష్,పత్తిపాటి మహేష్, మల్కం అశోక్,వలమల సామేలు, జమలయ్య బాపట్ల పూర్ణచంద్రరావు,యోహాన్ పాల్గొన్నారు

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నూతన ఎస్సై రాణిని సన్మానించిన సిపిఎం నాయకులు




వీపనగండ్ల సెప్టెంబర్ 20 నవభూమి– సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల పోలీస్ స్టేషన్ కి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాణి ని సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ సర్పంచ్ ఎం కృష్ణయ్య, మండల నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ,, ఆయా గ్రామాలలో శాంతిభద్రతలపై పోలీసుల నిఘ ఎప్పటికప్పుడు ఉంటుందని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి మాట్లాడుతూ,, మండల్ ఏర్పడిన నుంచి నేటి రాక మహిళ ఎస్సైగా రావడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్, సిహెచ్ వెంకటయ్య,వి కృష్ణయ్య, ఈశ్వర్, వెంకటేశ్వర్లు గౌడ్,తదితరులు అందరు కలిసి సన్మానించారు.

# దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## బిజెపి రాష్ట్ర నేతలు రమేష్, పవన్ కుమార్



చొప్పదండి, సెప్టెంబర్ 19 (నవభూమి): దేశాభివృద్ధి బి జె పి తోనే సాధ్యమని, ప్రజలంతా తమ పార్టీ వైపు చూస్తున్నారని,దేశవ్యాప్తంగా ఇప్పటికే 2కోట్ల సభ్యత్వాలకు చేరుకుందని రాష్ట్ర బి జె పి కార్యవర్గ సభ్యులు వాసాల రమేష్, పుల్లెల పవన్ కుమార్ అన్నారు. చొప్పదండి తెలంగాణ చౌరస్తా వద్ద గురువారం పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.బిజెపి శ్రేణులంతా సభ్యత్వ నమోదుపై తగిన దృష్టి సారించి , సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలనీ అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాను సభ్యత్వ నమోదులో నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి పార్టీ శ్రేణులంతా మరింత కష్టపడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలోకిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ సభ్యత్వ ఇంఛార్జి పొన్నం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిల్ల శ్రావణ్, రాజన్నల రాజు,జిట్ట కుమార్, మంద శ్రీరామ్ వడ్లూరి సుధకర్,బొడిగే సురేష్ , గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, తాడూరి శివ కృష్ణ , గుర్రం సమర్ రెడ్డి, గుర్రం శ్రీపాల్ రెడ్డి ,సిరిపురం గంగారం , గంగు సంపత్ ,సులువ సంతోష్ , తోడేటి కార్తీక్, ఏముండ్ల రాకేష్, చీకటి పవన్, బొడిగే ఆదిత్య పాల్గొన్నారు.

# సాగర్ కాలువ గండ్లను వెంటనే పూడ్చాలి

## మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 19 : భారీ తుఫాన్ కారణంగా వచ్చిన వరదలతో నాగార్జున సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడ్డాయని గురువారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఈ కాల్వువలు పడిన గండ్లు పూడ్చక పోవడంతో సాగులో ఉన్న పొలాలకు నీరు అందటం లేదన్నారు. వరి పొలాలన్నీ నెర్రలు బారాయన్నారు. రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వారికి న్యాయం చేయాలని సండ్ర కోరారు. కల్లూరు, పెనుబల్లి మండలాలలో లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్ఫార్మర్లు పనిచేయకపోవ డంతో రైతులకు నీరు అందక ఇబ్బంది పడుతున్నారన్నారు.

# ప్లాస్టిక్ వినియోగించకూడదు - పూర్తి నిషేధం

## ■ పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించిన మండల పంచాయతీ అధికారి వీరస్వామి



కాటారం,సెప్టెంబర్ 19 నవభూమి ప్రతినిధి: కాటారం మండలంలోని అన్ని గ్రామాల దుకాన యజమానులకు ప్లాస్టిక్ వినియోగించవద్దని, పూర్తిగా నిషేధించబడినదని ఎంపీఓ వీరస్వామి తెలిపారు. కాటారం మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం పలు దుకాణాలలో తనకీలు నిర్వహించి ప్లాస్టిక్ వాదద్దని తెలియజేసారు.అన్ని షాప్ లలో యజమానులు ఇట్టి నిషేధాన్ని పాటించాలని కోరారు.ప్లాస్టిక్ కవర్లు, పాలితీన్ కవర్లు షాప్ లలో వినియోగిస్తున్నట్లు తెలిస్తే షాప్ యజమాని కి 2000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మళ్ళీ అదే



విధంగా దొరికితే షాప్ లైసెన్సు రద్దు చేసి సీజ్ చేయడం జరుగుతుందన్నారు.గురువారం సాయంత్రం హన్మకొండ నుండి కాటారం కు ప్లాస్టిక్ సామాన్లతో వచ్చిన బొలెరో వాహనాన్ని పట్టుకుని ఎంపిడిఓ ఆఫీస్ కు తరలించి,అతనికి మొదటి విడతగా నోటీసు ఇచ్చారు.ఒకవేళ మళ్ళీ ప్లాస్టిక్ తో కాటారం కు వస్తె 5000/- రూపాయల జరిమానా విధిస్తూ వాహనాన్ని సీజ్ చేయడం జరుగు తుందన్నారు.తిరిగి లోడ్ తో ఉన్న వాహనాన్ని తిరిగి హన్మకొండకు పంపించారు. మండలం లోని అన్ని గ్రామాల దుకాణదారులు, వినియోగదారులు సహకరించి మన కాటారం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని మండల పంచాయతీ అధికారి వీరస్వామి కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్, దోమల శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరును తొలిగిస్తే సహించేది లేదు

## ■ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ డిమాండ్

కాటారం,సెప్టెంబర్ 19 నవభూమి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలని చూస్తే సహించేది లేదని,దీనిని జిల్లా ఆర్యవైశ్య మహాసభ పూర్తి స్థాయి లో కండిస్తుందని అన్నారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పవిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి వేరే పేరును పెట్టాలని చూస్తుందని అన్నారు.పొట్టి శ్రీరాములు పేరును యధావిధిగా కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఆర్యవైశ్య రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పలు రాజకీయ పార్టీలకు పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి వేరే పేరును ఖరారు



చేయాలని చూడడం సరైనది కాదని అన్నారు.వెంటనే ప్రభుత్వ నిర్ణయం వెనుకకు తీసుకోవాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్,కాటారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్,కోశాధికారి కముటాల రవి,మండల అవోప అధ్యక్షుడు మద్ది లక్ష్మీ నరసింహమూర్తి,కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్,దారం నగేష్ కుమార్, అల్లాడి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో సంతోషంగా పండగలు

## ■ కంటి మీద కునుకు లేకుండా గణేష్ బందోబస్తు
## ■ జిల్లా పోలీసు సిబ్బందిని అభినందించిన
## ■ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ ప్రతినిధి నవభూమి– జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ప్రశాంతంగా వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం గత వారం రోజులు గా పోలీస్ సిబ్బంది కంటిమీద కునుకు లేకుండా బందోబస్తు చేపట్టడం అభినందనియం అని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ శాఖలైన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ వారి సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. గడిచిన 12 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారుల ను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా పరిధిలో గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన నవరాత్రి ఉత్సవాలు మరియు మిలాద్ ఉన్ నబీ పండుగ ఉత్సవాలు శాంతియుత వాతావరణం లో ప్రజలందరూ జరుపుకోవడం జరిగిందని ప్రతిష్ఠాపన అనంతరం భక్తులందరూ సాంప్రదాయం ప్రకారం 9



మరియు 11 రోజుల పాటు మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి నిమజ్జనం చేయడం జరిగింది. గణేష్ ఉత్సవాలు జరుగుతున్న సమయంలోనే మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఉత్సవ వేడుకల ర్యాలీలు కూడా నిర్వహించడం జరిగింది. దీనికి అన్ని మతాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించు కొని జయప్రదం చేయడం జరిగిందన్నారు. నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి అన్ని వేడుకలు ప్రశాంత వాతావర ణంలో గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన నిమజ్జనం మరియు మిలాద్ ఉన్ నబీ వేడుకలు అన్నింటికి గణేష్ మండలి లు మజీద్ కమిటీలు, విగ్రహ గణేష్ కమిటీలు మరియు అన్ని మతాల ప్రజలు, ప్రతీ ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించారని తెలిపారు. కావున అన్ని శాఖల అధికారులకు,మీడియా తో పాటు జిల్లా పోలీస్ సిబ్బందికి మరో సారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ



**చొప్పదండి, సెప్టెంబర్ 19 (నవభూమి):** సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ అన్నారు. మండల బి జె పి అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి, పెద్దకుర్మపల్లి గ్రామ అధ్యక్షులు పులి కనుకయ్య అధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ పుల్లెల పవన్ కుమార్, కొత్తపెల్లి మాజీ ఎంపిపి వాసాల రమేష్, ప్రోగ్రాం ఇంచార్జ్ జాడి బాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రవణ్ కూమార్, అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోల్ల గట్టయ్య, మండల మాజీ సర్పంచులు తోట్ల గంగ మల్లయ్య, ఏలేటి తిరుపతి రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జ్ గన్ను నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## కాజిపల్లి గ్రామంలో గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్స్ పంపిణీ





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 19 ( నవభూమి ):** భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో కాజిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద 500కి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ప్రొజెటింగ్ బాండ్స్ ని చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు కాజిపల్లి గ్రామ మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దాడి తిరుపతి, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, మేడ రవీందర్ రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, గోదరి బానేష్, అంకయ్య మహిళలు పాల్గొన్నారు.

## ముత్తమాలకు నివాళులర్పించిన పసుమర్తి

**కల్లూరు, నవభూమి, సెప్టెంబర్ 19:** స్థానిక డబల్ బెడ్ రూమ్ కాలనీలో ముత్తమాల రామదాసు మాతృమూర్తి ముత్తమాల అనసూయమ్మ దశదిన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నివాసి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు దయాల కిషోర్ దత్, బొల్లె పోగు రవి, అద్వానీ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- గుండ్రాత్ పల్లిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం





**కాటారం,సెప్టెంబర్ 19 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గుండ్రాత్ పల్లి గ్రామంలో గురువారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి,ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల్లో కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ప్లాస్టిక్ కవర్లు లేకుండా చూసు కోవాలని సూచించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్,కలరా, చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఏంఎల్ఏచ్ పి డాక్టర్. సుమన్,హెల్త్ సూపర్వైజర్ సరళ,ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపతి రెడ్డి,ఏఎన్ఎం విజయలక్ష్మి,ఆశా వర్కర్ రజిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి

# క్రీడా నైపుణ్యాలు ఎంతో అవసరం

**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 19:** పిల్లల యొక్క మానసిక శారీరక అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని బోనకల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. మధుబాబు, విద్యాశాఖ నోడల్ అధికారి దామాలా పుల్లయ్య అన్నారు. చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారం తో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల మండల స్థాయి క్రీడా కార్యక్రమాలను స్థానిక చిరునోముల హైస్కూల్ నందు వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మధుబాబు మాట్లాడుతూ...... పిల్లలకు చదువుతోపాటు క్రీడా శిక్షణ ఎంతో అవసరమని ఈ క్రీడలలో నిరంతరం సాధన చేస్తున్నట్లయితే పిల్లలు శారీరకంగా బలవంతులుగా తయారయ్యి దాని ద్వారా మానసిక అభివృద్ధి చెందుతుందని తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలలో ముందుండే అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా బాలబాలికలకు శు భాకాంక్షలు తెలిపారు. మరో ముఖ్య అతిథి పుల్లయ్య మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల యందు బోధనతోపాటు ప్రతిరోజు క్రీడల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి బాల బాలికలకు వేర్వేరుగా క్రీడా నైపుణ్యాలు నేర్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఈ మండల స్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎఫర్ట్ సంస్థను అభినందించారు. ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ తమ సంస్థ బోనకల్ మండలంలో అన్ని గ్రామాలలో బాలల హక్కుల కొరకు కృషి చేస్తున్నదని దానిలో భాగంగానే పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి కోసం ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం వరుసగా ఇది మూడవ సంవత్సరము అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు బాలికలకు, రెండవ రోజు బాలురకు కబడ్డీ, ఖో ఖో , వాలీబాల్, షాట్ పుట్, లాంగ్ జంప్ పోటీలు జూనియర్ మరియు సీనియర్ విభాగాల వారీగా నిర్వహించి ప్రథమ, ద్వితీయ



బహుమతులతో పాటుగా ప్రతి ఒక్కరికి మెడల్స్ అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని లు, టీచర్లు, సంస్థ సిబ్బంది కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సెంటర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు విశ్వశాంతి చిన్నారులు సహాయం

- ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి అభినందన

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 19 :** ఖమ్మం మున్నేరు వరద బాధితులకు... విశ్వశాంతి చిన్నారులు బియ్యం, నగదును సేకరించి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుంచి సేవాగుణం అలవర్చుకోవటం అభినందనీయమన్నారు. భారీ తుఫాన్ కారణంగా ఇటీవల ఖమ్మంలో మున్నేరుకు వరదలు వచ్చి అనేక కుటుంబాలను రోడ్డున పడ్డాయన్నారు. సర్వస్వం కోల్పోయి మరెన్నో కుటుంబాలను దిక్కుతోచని స్థితిలోకి నెట్టాయన్నారు. వరదలకు ఇండ్లు, నగదు, విలువైన గృహపకరణాలు కోల్పోయిన వారికి చేయూత అందించేందుకు చిట్టి చేతులు గట్టి మేలు తలపెట్టాయన్నారు. విశ్వశాంతి విద్యాలయం చిన్నారులు తమ వంతు సహాయంగా బియ్యం ,నగదు సేకరించగ్గా పాఠశాల యాజమాన్యం మరికొంత కలిపి 15 సంచుల బియ్యం, ఐదువేల రూపాయల నగదు సమకూరాయి. ఈ మొత్తాన్ని డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు అందజేశారు. చిట్టి చేతుల చిన్నారుల సహాయం మరువలేనిదన్నారు. మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సహాయం తమకు సంతృప్తిని ఇచ్చిందన్నారు . సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ లిస్ట్ అభ్యంతరాలపై రాజకీయ నాయకులతో సమావేశం





**కాటారం,సెప్టెంబర్ 19 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి వీరస్వామి అధ్యక్షతన మండలం లోని పలుపార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.గ్రామ పంచాయతీ ల డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే లిఖిత పూర్వకంగా గ్రామ కార్యదర్శికి గాని,పంచాయతీ సిబ్బందికి గానీ తెలియ జేయాలని తెలిపారు. అభ్యంతరాల స్వీకరణ ఈ నెల 21 వరకు ఉంటుందని తెలియ జేసాడు.పార్లమెంట్ ఎలక్షన్ కొత్తగా ఓటర్ అప్లై చేసుకున్న వారిది అప్డేట్ కాలేదని,ఇట్టి జాబితాలో ఓటు హక్కు లేని వారు,18 సంవత్సరాలు నిండిన వారు మీ సేవా లో ధరకాస్తు చేసుకోవాలి అని సూచించారు.ఎలక్షన్ మార్గదర్శకాల ప్రకారం సర్పంచ్,వార్డ్ సభ్యుల ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చే వరకు అప్లై చేసుకున్న వారి పేర్లు ఇట్టి ఓటర్ జాబితా లో చేర్చే అవకాశం ఎలక్షన్ కమిషన్ ఇవ్వవచ్చు కనుక ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఓటర్ లిస్ట్ లు ఫైనల్ అయిన తర్వాత,నోటిఫికేషన్ వచ్చిన తర్వాత రాజకీయ పార్టీల నాయకులకు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వీరస్వామి,కార్యదర్శి శఖీర్ ఖాన్,పలు రాజకీయ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## భీమారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం అవగాహణ కార్యక్రమం

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 19 ( నవభూమి ):** భీమారంలో అంగన్వాడి కేంద్రంలో ఈరోజు పోషణ మాసం సందర్భంగా బరువు తక్కువగా ఉన్న పిల్లల కోసం స్పెషల్ క్యాంపునుఏర్పాటు చేసి పిల్లలకు హ్యాండ్ వాష్ చేసుకోవడం మరియు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి జైపూర్ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ ముస్తఫా,ఎం ఎల్ ఎహ్ పి అప్సర,రజిత మరియు ఏఎన్ఎం ఉమా, ఆశ వర్కర్స్, అంగన్వాడీ సూపర్వైజర్ మరియు అంగన్వాడీ టీచర్లు, ఆయా పాల్గొన్నారు.





## జమిలి ఎన్నికల నిర్ణయం హర్షణీయం

### మాజీ ఎంపిపి చిలుక రవీందర్



**చొప్పదండి, సెప్టెంబర్ 19 (నవభూమి):** వన్ నేషన్-వన్ ఎలక్షన్ నిర్ణయం పట్ల చొప్పదండి మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం శుభపరిణామమని అన్నారు. జమిలి ఎన్నికలు రెండు విడతల్లో జరపడం ద్వారా పరిపాలనపరంగా ఎలాంటి అంతరాయాలు ఉండవన్నారు. ప్రజాక్షేత్రంలో సుపరిపాలన కొనసాగడానికి అభివృద్ధి చేసుకోవడానికి సమయం ఉంటుందన్నారు. తరచుగా ఎన్నికలు జరగడం ద్వారా ఎన్నికల ఖర్చు తడిసి మోపెడవుతుందని చెప్పారు. ప్రజలపై భారం పడకుండా, సమయం వృధా కాకుండా జెమిలి ఎన్నికలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మొదటి దశలో పార్లమెంట్, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిపి ఆతర్వాత 100 రోజల వ్యవధిలోపు రెండో దశలో పురపాలక పంచాయతీల వంటి స్థానిక సంస్థలన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరపడం సంతోషకరమని అన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారులు

### అర్హత ఉన్న డాక్టర్లచే వైద్యం చేయించాలి.

### డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొమురయ్య







**కాటారం,సెప్టెంబర్ 19 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి లో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొమురయ్య,జిల్లా ప్రోగ్రాం ఇంచార్జి ఆఫీసర్ డాక్టర్.శ్రీదేవి ల ఆద్వర్యం లో పలు ప్రైవేట్ ఆసుపత్రులలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ హాస్పిటల్, రాజ రాజేశ్వరి హాస్పిటల్, రోహిణి హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు .పేరుకు మాత్రమే క్వాలిఫెయిడ్ డాక్టర్ల పేర్లు ఉంటున్నాయి కాని పెసెంట్లను మాత్రం ఎలాంటి అర్హత లేనటువంటి డాక్టర్లతో వైద్యం చేయిస్తున్నారని,నాణ్యత లేని వైద్యాన్ని అందిస్తున్నారని,కొన్ని ఆసుపత్రులలో తేది అయిపోయిన మందులు కూడా ఉన్నాయని,ల్యాబ్ టెస్ట్ లు కూడా అర్హత లేని వారితో టెస్ట్ లు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలా నిర్వహిస్తున్న ఆసుపత్రుల వారికి నోటీసు లు అందజేశారు.ఒకవేళ పద్ధతి మార్చుకోక పోతే చట్ట రీత్యా చర్యలు తప్పవని,ఆసుపత్రుల సీజ్ చేయడం జరుగు తుందనీ హెచ్చరించారు.ఈ ఆకస్మిక తనిఖీ లో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొమురయ్య,జిల్లా ప్రోగ్రాం ఇంచార్జి ఆఫీసర్ డాక్టర్.శ్రీదేవి,కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మంతెన మౌనిక లు పాల్గొన్నారు



## బాల్ రెడ్డి గూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

**వికారాబాద్ సెప్టెంబర్ 19 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ నియోజకవర్గం పరిధిలోని బాల్ రెడ్డి గూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ వారు ప్రతిష్టించిన భారీ వినాయక విగ్రహానికి గురువారం నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బిక్షపతి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు 12 రోజులపాటు నిత్య పూజలు అందుకున్న మహాగణపతికి గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తూ కోలాటాల ఆటల పోటీలతో భజన భజంత్రీలతో భక్తులు భక్తిశ్రద్ధలతో నిమజ్జనా కార్యక్రమానికి తరలించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎం అశోక్ చందు సంజీవ్ కుమార్ మల్లేశం రాఘవేందర్ బిక్షపతి మహేష్ రాజకీయ పార్టీలకతీతంగా గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు







